- రాహుల్ వ్యాఖ్యలపై లోక్‌సభలో రభస
- ఈసారి మణిపూర్‌లో కూలిన బ్రిడ్జ్
- విధ్వంసం సృష్టించే సెబెక్స్-2 పేలుడు పదార్థం
- భారతీయులకు రూ.200తో అంతరిక్షయానం!
- ఆస్ట్రేలియా చదువులు మరింత భారం

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



మంగళవారం TUESDAY 2.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 27 ‖ వెల (Price) రూ.6.50


యోగినీ ఏకాదశి

మంగళవారం, సూర్యోదయం: 5-46, సూర్యాస్తమయం: 6-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి ఉదయం 8-42 వరకు, తదుపరి ద్వాదశి. నక్షత్రం: కృత్తిక తెల్లవారుజామున 4-40 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-04 నుంచి సాయంత్రం 6-37 వరకు. రాహుకాలం: పగలు 3-36 నుంచి సాయంత్రం 5-15 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-24 నుంచి ఉదయం 9-16 వరకు, పునర్ దుర్ముహూర్తం: ఉదయం 11-14 నుంచి ఉదయం 11-58 వరకు. అమృతకాలం: రాత్రి 2-20 నుంచి రాత్రి 3-53 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- మంత్రి కోమటిరెడ్డిని ఘెరావ్ చేసిన విద్యార్థులు



నల్లగొండ జడ్పీ సర్వసభ్య సమావేశానికి హాజరై తిరిగి వెళ్తుండగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని చుట్టుముట్టి ఘెరావ్ చేస్తున్న నిరుద్యోగులు

- మద్దతుగా వస్తే ఎత్తిపడేసిన పోలీసులు



గాంధీ దవాఖానలో నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నేత మోతీలాల్ నాయక్‌కు మద్దతుగా పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగులను అడ్డుకున్న పోలీసులు ఇలా ఎత్తిపడేశారు

- ఎమ్మెల్యే పల్లా అరెస్ట్



మోతీలాల్ నాయక్‌ను పరామర్శించడానికి 'గాంధీ'కి వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

# నిరుద్యోగుల రణభేరి

## పాలమూరు నుంచి సచివాలయం దాకా ధర్నాలతో దద్దరిల్లిన తెలంగాణ

### మోతీలాల్‌కు మద్దతుగా కదంతొక్కిన ఉద్యోగార్థులు



విద్యార్థి నేత మోతీలాల్ నాయక్‌కు మద్దతుగా సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళనకు దిగిన నిరుద్యోగులు

- గాంధీలో పోలీసుల దాదాగిరి
- ర్యాలీతో అట్టుడికిన ఉస్మానియా
- పరామర్శకు వచ్చిన పల్లా అరెస్ట్
- గెల్లు, రాకేశ్‌రెడ్డి, జడ్సన్ అడ్డగింత
- అరెస్ట్‌లను ఖండించిన కేటీఆర్, హరీశ్
- సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిరసనలు
- సచివాలయం ముందు ఆందోళన
- నల్లగొండలో కోమటిరెడ్డి ఘెరావ్
- సీఎం సొంత జిల్లాలోనూ ధర్నాలు
- మోతీలాల్‌కు బాసటగా విద్యార్థులు
- ఎమ్మెల్సీ బల్మూరి దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్ సిటీబ్యూరో జూలై 1(నమస్తే తెలంగాణ)/బన్సీలాల్‌పేట, ఉస్మానియా యూనివర్సిటీ/బడంగ్‌పేట్/చిక్కడపల్లి: రాష్ట్రంలో నిరుద్యోగ యువత రణభేరి మోగించింది. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సాగిన నిరుద్యోగుల ధర్నాలు, ఆందోళనలతో తెలంగాణ దద్దరిల్లింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం వెంటనే ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగ యువత కదం తొక్కింది. హైదరాబాద్‌లో గాంధీ దవాఖాన, ఉస్మానియా యూనివర్సిటీ, చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీ, బడంగ్‌పేట మున్సిపల్ కార్యాలయాలు కేంద్రాలుగా విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించారు. మరోవైపు, › 2వ పేజీలో

### నిరుద్యోగులా లైట్ తీస్కో..

- నాడు రోడ్డెక్కించి నేడు గప్‌చుప్ › 3
- విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ రాజకీయాలు
- ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు పాతర
- నిలదీస్తున్న నిరుద్యోగులు

- 'మోతీ'లాల్ సలామ్!



### దవాఖానే జైలు ఉద్యమకారుడే ఖైదీ

- పోలీసు పహారాలో గాంధీ దవాఖాన
- మోతీలాల్ నాయక్‌పై పోలీసుల క్రౌర్యం
- పరామర్శకు వెళ్లిన ప్రతిఒక్కరి అరెస్ట్
- దవాఖాన దాపుల్లోకి రానివ్వని సర్కారు
- నిరుద్యోగుల కోసం 8 రోజులుగా దీక్ష › 2
- ఆరోగ్యం దృష్ట్యా విరమించాలన్న డాక్టర్లు



### గరం గరం జూన్ నెల

123 ఏండ్లలో ఇంత వేడి ఈసారే

దేశ వ్యాప్తంగా తగ్గిన వర్షపాతం › 10

### యూపీఎస్సీ ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

› 7

### 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

పిలుపునిచ్చిన వామపక్ష విద్యార్థి సంఘాలు

నీట్ అక్రమాలపై నిరసన › 7

# మళ్లీ గెలిపించుకునే దమ్ముందా?



అడ్డగోలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ బీఆర్‌ఎస్ పని అయిపోయిందంటూ తప్పడు ప్రచారం చేస్తున్నరు. ప్రజల మనసుల్లో నుంచి పార్టీ పోవడమనేది అసాధ్యం. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు ప్రజల మద్దతు తిరిగి లభిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పూర్వవైభవం సాధిస్తుంది.

- జగిత్యాల జిల్లా బీఆర్‌ఎస్ కార్యకర్తల భేటీలో కేటీఆర్

- అయితే రాజీనామా చేయించి పార్టీలో చేర్చుకోండి
- ఫిరాయింపులపై సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- కొనుగోలు సంస్కృతి కాంగ్రెస్ పార్టీ పాపమే
- నాడు బీఆర్‌ఎస్‌లో చేరికలన్నీ రాజ్యాంగబద్ధం
- నేడు అంగట్లో మాదిరి ఒక్కో ఎమ్మెల్యే కొనుగోలు
- ఇప్పుడు ఎవరిని రాళ్లతో కొట్టాలో రేవంత్ చెప్పాలి

జగిత్యాల, జూలై 1 (నమస్తే తెలంగాణ): రాజకీయాల్లో ఆయారాం.. గయారాం నీచ సంస్కృతిని దేశంలో సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు దుయ్యబట్టారు. 1970 ప్రాంతంలో హర్యానాలో గెలిచిన ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపజేసి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఈ సంస్కృతికి నాంది పలికారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి › 5వ పేజీలో

### బీఆర్‌ఎస్ పార్టీ ఆఫీసును కూల్చేయండి

- నల్లగొండ కలెక్టర్‌కు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు
- నిబంధనల మేరకే నిర్మాణం
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల వెల్లడి

నల్లగొండ, జూలై 1: నల్లగొండలోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణంపై మరోసారి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన అక్కసును వెళ్లగక్కారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక సార్లు బీఆర్‌ఎస్ కార్యాలయంపై అక్కసును వెళ్లగక్కిన ఆయన.. మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశారు. సోమవారం › 5వ పేజీలో



### కాంగ్రెస్‌కు ఓటేసినందుకు చచ్చిపోతున్నా

**పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య**

- రైతురాజ్యం వస్తే బాగుంటదనుకున్నా..
- 3 ఎకరాల భూమిని నాశనం చేశారు
- కలెక్టరేట్‌కు వెళ్తే టైం మించిపోయిందన్నరు
- చావు తప్ప గత్యంతరం లేదని విలపిస్తూ వీడియో
- డిప్యూటీ సీఎం భట్టి నియోజకవర్గంలో ఘటన


మధిర, జూలై 1 : 'ఇంతమట్టికీ నేను ఎవరి జోలికి పోలేదు.. రైతుగానే బతికిన.. రైతురాజ్యం వస్తే బాగుంటదని చెప్పి కాంగ్రెస్‌కి ఓటేశాను.. కాంగ్రెస్ గవర్నమెంట్‌కు ఓటేసినందుకు ఇదేనా నాకు న్యాయం.. నాకు చావు తప్ప వేరే గత్యంతరం లేదు.. నేను చనిపోయిక నా కుటుంబ సభ్యులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి..' › 10వ పేజీలో

# క్యాబినెట్‌లో బీసీలకు చోటేది?

## మంత్రివర్గంలో లోపించిన సామాజిక సమతూకం

- 12 మందిలో ఏడుగురు ఓసీల్లో నలుగురు రెడ్లు
- బీసీ,ఎస్సీ,ఎస్టీలకు దక్కింది ఐదు పదవులే
- మరో ఇద్దరు రెడ్లకు చోటంటూ సంకేతాలు
- రేవంత్ అనుకూలుడికే పీసీసీ అధ్యక్ష పీఠం!

హైదరాబాద్, జూలై 1 (నమస్తే తెలంగాణ): తెలంగాణ పేరుకు మాత్రమే బలహీనవర్గాల రాష్ట్రం. ఇక్కడ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జనాభా దాదాపు 80 శాతానికి పైనే ఉన్నా.. పెత్తనం మాత్రం అగ్రవర్ణాలదే. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు అత్యధిక జనాభా కలిగిన బలహీనవర్గాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం కల్పించడంలో ఎప్పుడూ చిన్నచూపేనన్న విమర్శ మొదటినుంచీ ఉన్నది. రేపో, మాపో జరుగబోయే రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ నేపథ్యంలో మంత్రివర్గంలో సామాజిక సమతుల్యతపై చర్చ జరుగుతున్నది. జనాభా దామాషా ప్రకారం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు న్యాయమైన › 6వ పేజీలో





### రాజగోపాల్‌రెడ్డికీ మంత్రి పదవి!

- దానం నాగేందర్‌కు దక్కే చాన్స్
- సీతక్కకు హోంశాఖ: దామోదర

ఫిరాయింపుదారులకు మంత్రి పదవి ఇవ్వబోమని, కాంగ్రెస్ బీ-ఫారంపై గెలిచిన వారికే పదవి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు కదా?.. అని మంత్రి దామోదర రాజనర్సింహను విలేకరులు ప్రశ్నించగా.., ఎప్పటికీ ఒకేలా ఉంటుందా? అని సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. కాలాన్ని బట్టి రాజకీయాలు మారుతూ ఉంటాయని అన్నారట!




పేటీఎం, ఫోన్‌పే, గూగుల్ పేలో

### విద్యుత్తు బిల్లుల చెల్లింపు బంద్ › 10

ఇకపై టీజీఎస్పీడీసీఎల్ వెబ్‌సైట్, యాప్‌ల ద్వారా చెల్లించాల్సిందే

### రేవంత్‌కు బాబు లేఖ

సమస్యలు పరిష్కరించుకుందాం

6న హైదరాబాద్‌లో భేటీ! › 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 70 | 112 | 194 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 134 | 221 |

Conditions Apply

Issued in the interest of consumers